



సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 09 డిసెంబర్ 2025


## ప్రజాస్వామ్యం ఎక్కడ...?

# పార్టీ రాజకీయాలు ఎక్కడ..?

### గ్రామస్థాయి ఎన్నికల్లోనే ద్వంద్వ వైఖరి నాయకుల సస్పెన్షన్లపై అభ్యంతరం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామ సర్పంచ్ ఎన్నికల సమయంలో పార్టీల ప్రవర్తన, నాయకులపై తీసుకుంటున్న చర్యలు, పార్టీల మధ్య మార్పులు, ద్వంద్వ ప్రమాణాలు ఇప్పుడు ప్రజల్లోనే పెద్ద చర్చగా మారాయి. "ఎవరికి నిజమైన విశ్వసనీయత ఉంది? పార్టీలకా? నాయకులకా? లేక ప్రజలకా?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి గ్రామంలో వినిపిస్తోంది. 15 ఏళ్లుగా అధికారంలో ఎవరు ఉన్నా నాయకుల మార్పులు సహజం కానీ?గత పదిహేనేళ్ల నుంచి ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీకే బలమైన నాయకులు, కార్యకర్తలు చేరడం సాధారణం. ఎందుకంటే అభివృద్ధి పనులు చేయించాలన్న ఆవశ్యకత ప్రజలతో కలిసిమెలిసి పనిచేయాలన్న బాధ్యత

రాజకీయ అవసరాలు అయితే ఇదే విషయాన్ని సర్పంచ్ ఎన్నికల వద్ద మాత్రమే తప్పుగా చూపించి, పార్టీలు బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వలేదని సస్పెండ్ చేయడం "పై నాయకులు పార్టీ మారితే పర్లేదు గ్రామ నాయకులు మారితే తప్పా?"

ఎంత పెద్ద నాయకుడైనా ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ఎంపీ జెడ్పీటీసీ ఎంపీపీకార్పొరేటర్

మిగతా 2 లో..

# కందిలో బీజేపీ కనుమరుగైన కథ

### అభ్యర్థి పోటీ విత్‌డ్రా డ్రామా వెనక అసలు కథ ఏంటి..?



**కంది మేజర్ న్యూస్.**

కంది గ్రామపంచాయతీ రాజకీయాల్లో ఇన్నాళ్లుగా గట్టిపట్టు పెంచుకున్న బీజేపీ ఈసారి మాత్రం పసిగట్టలేని మాయలో చిక్కుకున్నట్టే మాట్లాడుకుంటున్నారు స్థానికులు. పంచాయతీ ఎన్నికలకు పార్టీ తరఫున నిలబడిన అభ్యర్థిని అనూహ్యంగా విత్‌డ్రా చేయించడం ఇప్పుడు గ్రామమంతా దుమారం రేపుతోంది.

సమాచారం ప్రకారం

అభ్యర్థి విత్‌డ్రా ప్రక్రియ జిల్లా అధ్యక్షురాలు సమక్షంలోనే జరి గిందంటూ గ్రామంలో

మిగతా 2 లో..

### పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది, సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవాలి



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

పోస్టల్ బ్యాలెట్ ను ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది, సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు .టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో

మిగతా 2 లో..

### పోలింగ్ విధులను సమర్ధవంతంగా

# నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి ....**

ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని,పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులుసమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. సదాశివపేట మండలం మద్దికుంట చౌరస్తాలోని కింగ్స్ ఫంక్షన్ హాల్ లో మొదటి దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణ తరగతులు

మిగతా 2 లో..

### ఓటు విలువ గ్రామ భవిష్యత్

# తీరు మార్చుతుంది

ఆలోచించి ఓటు వేయాలని నిర్మల జగ్గారెడ్డి టీజీ ఐఐసి చైర్మన్

అభివృద్ధి లక్ష్యాలతో ప్రజల ముందుకు భావన బల్వంత్ రెడ్డి

యువతకు ఉద్యోగాలు పరిశ్రమలు ప్రధాన అజెండా

"ఓటే బలం గ్రామ అభివృద్ధి ఒక్కో నిర్ణయంతోనే"

కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి



2 లో..

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది

8 లో..

## ప్రజాస్వామ్యం ఎక్కడ...?

# పార్టీ రాజకీయాలు ఎక్కడ..?

(మొదటి పేజీ తరువాయి..)

చాలామంది గతంలో ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వెళ్లి రాజకీయంగా ఎదిగారు. పార్టీ మార్చడం వారి రాజకీయ హక్కు. అదే గ్రామంలో సామాన్య నాయకుడు ప్రజల మనస్తత్వం చూసి ఒక అభ్యర్థికి మద్దతు తెలుపుతే మాత్రం సస్పెన్షన్? ఇది ద్వంద్వ వైఖరి కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కమిటీలు ఉన్నాయా? లేక పలుకుబడి ఉన్న నేతల మాటే అంతిమమా? సిద్ధాంతపరంగా జిల్లా, మండల కమిటీలు సమావేశమై అభ్యర్థుల ఎంపిక చేయాలి. వాస్తవంగా మొత్తం నిర్ణయం ఒకరంటే ఒకరు, ఇద్దరంటే ఇద్దరు పలుకుబడి ఉన్న నేతల చెంతే ముగుస్తోంది.వారే చెప్పిన పేర్లే టికెట్లు అవుతున్నాయి.వారే నిర్ణయించిన వారినే "అధికార పార్టీ అభ్యర్థి"గా ప్రకటిస్తున్నారు.అయితే మండల కమిటీలు ఎందుకు?అభిప్రాయ సేకరణ ప్రక్రియ ఎందుకు?అన్న ప్రశ్నలు పార్టీ కార్యకర్తల నోళ్లలో వినిపిస్తున్నాయి.పార్టీలకు కేడర్ విలువా? లేక వచ్చిన వారికే ప్రాధాన్యమా?ఏ గ్రామంలోనైనా పార్టీ కోసం 15 %20 ఏళ్లుగా పనిచేసిన వారిని కాదని ఇటీవలే మరో పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులకు టికెట్లు ఇవ్వడం జరుగుతోంది.ఇది పాత కార్యకర్తలకు తీవ్ర నిరుత్సాహాన్ని కలిగిస్తోంది.పార్టీ కోసం రాత్రింబవళ్ళు పనిచేసిన వారికి ఇవ్వని గౌరవం,రెండు నెలల క్రితమే పార్టీగా మారిన వారికి ఇవ్వడం ఏమిటని ప్రజల్లో చర్చ గ్రామస్థాయి ఎన్నికల్లో పెద్ద నాయకులు కనిపించకపోవడంపై విమర్శలు ఎమ్మెల్యే ఎన్నికల్లో, ఎంపీ ఎన్నికల్లో అయితే గ్రామస్థాయి నాయకుడు నుండి పెద్ద నాయకుడు వరకు అందరూ ప్రచారంలో పాల్గొంటారు.కానీ గ్రామ సర్పంచ్ ఎన్నికలు రాగానే పెద్ద నాయకులు దూరంగా ఉంటారు.అలా ఉంటూనే, కేడర్ ఎవరికి మద్దతు ఇస్తున్నారో ఆరా తీసి వెంటనే సస్పెండ్ చేస్తున్నారు.ఇది ఏ రకమైన ప్రజాస్వామ్యం?గ్రామ ఎన్నికలకే కఠిన నియమాలు, పైస్థాయి ఎన్నికలకే ఆ నియమాలు వర్తించవా?అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఎన్నికల రాజకీయాల్లో ఓటు నిర్ణయించేది ప్రజలేపార్టీలు ఎలాంటి చర్యలు తీసుకున్నా, ఎలాంటి రాజకీయాలు చేసినాచివరికి గెలిపించేది ప్రజలనేకదా.ప్రజలు నిర్ణయించేది పనులు చేసిన అభ్యర్థిని,అందుబాటులో ఉండే నాయకుడిని,గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తినే.అవసరం వచ్చినప్పుడు పార్టీలు తమ లాభం కోసం ఎవరికైనా కండువా కప్పి ఆహ్వానించుకుంటే,గ్రామస్థాయి నాయకులు ఎందుకు చేయకూడదు?అని ప్రశ్నించడం సహజమే.పార్టీల చర్యలపై గ్రామాల్లో ఒక్క మాటే "ఈ అసమానతే అసలు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోంది"గ్రామాల్లో నిజంగా వినిపిస్తోన్న మాట ఇదే.పార్టీలకు ఒక నియమం,నాయకులకు మరో నియమం,గ్రామస్థాయి కార్యకర్తలకు మరో నియమం వీటన్నింటిపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది.

## పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి కీలకమైన పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ నిర్ణీత సమయంలోపు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఓటరు జాబితాను అనుసరిస్తూ ఓటర్లను నిర్ధారించి, వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలాన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించాలని అన్నారు.ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచు కోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్ అధికారి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, తహసిల్దార్లతహసిల్దార్ బాల్ రాజ్, ఎంపీడీవో లక్ష్మి, ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్, తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మొదటి దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సంగారెడ్డి మండలాల ప్రైసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు.

## ఎన్నికల హోరు ప్రచారం జోరు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజలు బిజీబిజీగా గడుపుతున్నారు పోటాపోటీగా నువ్వా నేనా అంటూ తమ గుర్తుకు ఓటు వేయాలంటు గడప గడపకు ఓటర్లను ఆకర్షిస్తున్నారు. మండలంలోని దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటిస్తున్న బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి బేగరి మచ్చేందర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తమకు కేటాయించిన కత్తెర గుర్తు, వార్డు మెంబర్లుగా పోటీచేస్తున్న వారికి కేటాయించిన గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారిస్తానని తెలిపారు. ఈయొక్క ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోటి చేస్తున్న వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కందిలో బీజేపీ కనుమరుగైన కథ

(మొదటి పేజీ తరువాయి..)

చర్చలు జోరందుకున్నాయి. ఇదంతా సామాన్య రాజకీయ నిర్ణయమా..? లేక లోలోపల సెటిల్మెంట్ జరిగిపోయిందా.? అనుమానం ప్రజల్లో పెరుగుతోంది.కందిలో బీజేపీకి గతంలో నుంచే బలమైన ఆధారాలు, కట్టుబాటు ఉన్న నాయకులు ఉన్నారు. అలాంటి పరిస్థితుల్లో పేరున్న లీడర్లను పక్కనపెట్టి, ఒక్కసారిగా అనామకుడికి నామినేషన్ వేయించి, మరుసటిరోజు విత్‌డ్రా చేయించడం గ్రామస్తులలో మరింత అనుమానాలను రేకెత్తిస్తోంది.కొందరు బీజేపీ కార్యకర్తల మాటల్లో "పార్టీకి నిబద్ధతతో పని చేసిన లీడర్‌లంతా ఇప్పుడు ఎవరికి వారే యమునా తీరం అన్నట్టుగా పక్కకు జరిగిపోయారు. పార్టీ అంతర్గతంగా ఏం జరుగుతోందో ఎవరికీ అర్థం కావడం లేదు" అని మండిపడుతున్నారు.

మరోవైపు గ్రామ ప్రజలు కూడా "ఇది రాజకీయమా లేక సెటిల్మెంట్ స్టోరీనా?""ఎవరి ఒత్తిడికి? ఏ ప్రయోజనానికి?"అనే ప్రశ్నలు వేస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కంది మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీజేపీ అకస్మాత్తుగా కనుమరుగైన ఈ ఘటన %రాజకీయ నాటకమా?బ్యాక్‌డోర్ డీల్ అయిందా?లేక పార్టీలో అంతర్గత ఘర్షణల ప్రత్యక్ష రూపమా?అనేదానిపై ఇప్పుడు గ్రామంలోనే కాదు జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చలు సాగుతున్నాయి.

## పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది, సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవాలి




(మొదటి పేజీ తరువాయి..)

విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు ఎన్నికల విధులు నిర్వహించేవారు,సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చే వారిని ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు విలువ గ్రామ భవిష్యత్ తీరు మార్చుతుంది

**కొండాపూర్ మెజర్ న్యూస్**

మల్లేపల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధి ఒకసారి తీసుకున్న నిర్ణయంపైనే ఆధారపడుతుందని, "ఓటు వేసే ముందు గ్రామం కోసం పనిచేసే నాయకుడు ఎవరో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఓటర్లను కోరారు.గ్రామాల అభివృద్ధి తరచుగా లభించే అవకాశం కాదని, ఒక్కో ఓటు గ్రామ భవిష్యత్ దిశను నిర్ణయించే శక్తిగా పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. మల్లేపల్లి మల్కాపూర్‌లను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని వివరించారు ఉద్యోగాలు పరిశ్రమల అనుసంధానం ప్రధానం పచారంలో పాల్గొన్న కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి భావన బలవంత్ రెడ్డి మాట్లాడుతూ, యువతకు పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడం, గ్రామంలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక వసతుల మెరుగుదల, స్వచ్ఛగ్రామ కార్యక్రమాల మరింత బలోపేతం ప్రధాన లక్ష్యాలు అని తెలిపారు.తాను గెలిస్తే సమగ్ర గ్రామ అభివృద్ధికి శ్రమిస్తానని, ప్రజల ఆశీర్వాదాలు కోరారు "కాంగ్రెస్ అభ్యర్థులే పల్లెల అభివృద్ధికి భరోసా" మల్కాపూర్ మల్లేపల్లి ప్రచారంలో భావన బల్వంత్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజాసేవకు కట్టుబడి పనిచేయగల అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ముందుకు తెస్తుంది. గ్రామాభివృద్ధి వేగవంతం కావాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి" అని పిలుపునిచ్చారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే సరైన ఎంపిక" అన్నారు. కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ప్రచారంలో మహిళలు యువత గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విత్తన చట్టం 2025 పత్రులను దహనం



## రైతు కూలీ సంఘం

**రామాయంపేట మేజర్ న్యూస్**

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా సోమవారం నాడు %నవశ్రీశ్రీశీ%, దుబ్బాక మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విత్తన చట్టం 2025 పత్రులను రైతు కూలీ సంఘం , ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో " విత్తన చట్టం-2025" పత్రులను దహనం చెయ్యడం జరిగింది. ఈ విత్తన చట్టం 2025 బహుళజాతి కంపెనీల ప్రయోజనాల కోసమే. ఈ చట్టం రైతు వ్యతిరేక చట్టం. కేంద్రీకృతంగా వ్యవహరిస్తూ, ఫెడరల్ స్పూర్తికి వ్యతిరేకంగా రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం,ఎం ఎన్ సి కంపెనీల అజామాషి కోసమే ఈ చట్టం. ఈ చట్టంలో విత్తనాల ద్వారా నష్ట పోయిన రైతులకు పరిహారం,కానీ ఆహార భద్రత కానీ సరిగ్గా లేదు.బహుళ జాతి,ప్రైవేట్ కంపెనీలు నియంత్రణలో కొనసాగే విధంగా ఈ చట్టం ఉన్నది. వ్యవసాయ రంగాన్ని మార్కెటుకు అనుగుణంగా పని చేసే విధంగా మార్కెట్ అవసరాల పంటలను కొనసాగేలా చేస్తున్నారు.ఇది కాంట్రాక్ట్ ఫార్మింగ్ లాగా ఉన్నది. ఇది రైతు కేంద్రీకృత రక్షణను బలహీనపరుస్తుంది.జీవ వైవిధ్య పరిరక్షణ,రైతుల హక్కులకు సంబంధించిన భారత న్యాయ నిర్మాణాన్ని దెబ్బతీస్తుంది. ఇది పూర్తిగా కార్పొరేట్ సంస్థల లాభాల కోసం పని చేసే చట్టం.సీడ్స్ బిల్ ముసాయిదా సెక్షన్ 17(8) "మెరిట్ ఆధారిత , పారదర్శక సెంట్రల్ అక్రెడిటేషన్ సిస్టమ్"ను ఏర్పరుస్తుంది. ఒకసారి అక్రెడిటేషన్ పొందిన తరువాత, కంపెనీలు అన్ని రాష్ట్రాల్లో ఆటోమేటిక్‌గా రిజిస్టర్ చేయబడతాయి. తప్పుదారి పట్టించడం తప్ప ఇంకా ఏ కారణం చేతా రాష్ట్ర ప్రభుత్వాలు ఏ కంపెనీని కూడా నిరాకరించలేవు. ఇది బహుళ రాష్ట్ర ప్రైవేట్ కంపెనీలకు వేగవంతమైన , అనవసరమైన ప్రాధాన్యత ఇస్తుంది, అయితే ప్రభుత్వ సంస్థలకు అలాంటి ప్రత్యేక హక్కులు లభించవు. ఇది రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను తగ్గిస్తుంది , ఫెడరల్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉంటుంది.ఈ కార్యక్రమంలో ఛాతిరి స్వామి రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లం రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వంగల సంతోష్ ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర కన్వీనర్ శ్రీదేవి శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు మేకల రాములు రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు లక్ష్మణ్, రాజేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# 600 చీరల పట్టివేత...

## అల్లాదుర్గం సి ఐ రేణుక రెడ్డి

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



పంచాయతీ ఎన్నికలలో భాగంగా పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వీరోజిపల్లి గ్రామ పరిధిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తెచ్చిన 600 చీరలను పోలీసు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వాహనాల తనిఖీ లో భాగంగా సోమవారం సాయంత్రం పోలీసులు పట్టుకున్నట్లు అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి తెలిపారు.. పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడారు.. వీరోజిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి మన్నె కృష్ణ హైదరాబాదులోని గుడి మల్కాపూర్ లో నివాసం ఉంటున్నాడు.. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా వీరోజిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు . టాటా వాహనంలో హైదరాబాదు నుండి అతని నివాసం లో ఉన్న చీరలను ఈరోజు పల్లి గ్రామ శివారుప కు తరలిస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం కు నమ్మదగిన సమాచారం రావడంతో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం ఆరే రమేష్ ఏఎస్ఐ సంగమేశ్వర్.. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

# కారు కల్వర్టుకు ఢీకొని వ్యక్తి మృతి....

## మరొకరికి తీవ్ర గాయాలు...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

నిద్రమత్తులో కల్వర్టును ఢీ కొట్టిన కారు ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు ఈ ఘటన కుకునూరుపల్లి మండలం రామచంద్రపురం శివారులో జరిగింది.ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం గజ్వేల్ ఆర్ఎన్ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పుట్టికూర కరుణాకర్ తండ్రి చంద్రయ్య (28) కరుణాకర్ భార్య కాన్పు కోసం తన తల్లి గారైన ఖమ్మంపల్లి గ్రామంలో వదిలిపెట్టి తిరిగి అదే కారులో కరుణాకర్ శివ ఖమ్మం పల్లి నుండి గజ్వేల్ కి వస్తున్న క్రమంలో అర్ధరాత్రి రామచంద్రపురం శివారులో నిద్రమత్తులో జాగ్రత్తగా నడిపి కల్వర్టుకు కారు ఢీకొని కరుణాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులకు శివ ఫోన్ ద్వారా సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# పెద్ద శంకరంపేట అభివృద్ధికి అహర్నిశలు కృషి

## సర్పంచ్ అభ్యర్థి ఆసూరి చంద్ర మురళి

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**




పెద్ద శంకరంపేట అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తనను అందరూ ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆసూరి చంద్ర మురళి అన్నారు సోమవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడారు గ్రామంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటి పరిష్కారానికి తీవ్రంగా శ్రమిస్తానన్నారు పేదరికంలో ఉన్న కుటుంబాలను ఆదుకొని వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు గ్రామంలో చదువుకొని నిరుద్యోగులుగా మిగిలిపోయిన వారికి ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేస్తానన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు అందేలా తన వంతు సహకారం అందిస్తానన్నారు కులమతాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం పాటుపడతానన్నారు కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని నేను అలాంటి వ్యక్తిని కాదని ప్రజలకు సేవ చేయాలనే కోరికతో రాజకీయాలకు వచ్చానని తెలిపారు స్థానిక ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్నానని తనను ఆదరించాలన్నారు అన్ని వర్గాల ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

# అశీర్వాదించండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా. సర్పంచ్ అభ్యర్థి మమత వెంకట్ రెడ్డి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సంగాపూర్ గ్రామ పంచాయతీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి సాధించి ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలు విడతల వారిగా పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని సర్పంచ్ అభ్యర్థి మమత వెంకటరెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు సంగాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అన్ని విధాలుగా మురికి కాల్వలు సీసీ రోడ్లు గ్రామానికి అవసరమైన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి మీ యొక్క అమూల్యమైన ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు.



# ఆశీర్వదించి గెలిపించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

## సర్పంచ్ అభ్యర్థి మహంకాళి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఇందూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహంకాళి ఎన్నికల్లో భాగంగా గడపగడపకు ప్రచారం చేస్తూ మీయొక్క అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ విడతల వారిగా పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు కల్వట్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు

# ప్రతి అభ్యర్థి ఎన్నికల నిబంధనలను పాటించాలి



**అందోల్ మేజర్ న్యూస్:**

స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నా అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ, నిబంధనలకు అనుగుణంగా నడుచుకొవాలని ఎన్నికల పర్యవేక్షణ అధికారి రాకేష్ అన్నారు. సోమవారం జోగిపేటలోని నెహ్రు మెమెరియల్ డిగ్రీ కళాశాలలో అభ్యర్థులకు ఎన్నికల నియమావళి, ప్రచారం, ఖర్చుల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ఖర్చుల పరిమితిపై, రోజు వారీ ఖర్చుల వివరాలను నమోదును ఏవిధంగా చేయాలో అవగాహనను కల్పించారు. ఫలితాలు వెలువడిన తర్వాత ఖర్చు చేసిన వివరాలను మండల కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని, లేదంటే ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో పాండు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపయోగించే లోడ్ స్పీకర్‌లు, ఊరేగింపులకు తహశీల్దార్ అనుమతిని తప్పనిసరిగా పొందాలన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొవాలన్నారు. అనంతరం సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి అభ్యర్థి సహకరించాలన్నారు. ప్రచార సమయంలో ఇతర అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా ఎన్నికల ప్రచారం ఉండాలన్నారు. లోడ్ స్పీకర్‌లు, ర్యాలీ, ఊరేగింపులు, సభలకు ముందస్తు అనుమతిని తీసుకొవాలన్నారు. ఫలితాలు ఏలా వచ్చిన అభ్యర్థులు సమన్వయంతో ఉండాలని, స్నేహపూర్వకంగానే తీసుకొవాలన్నారు. గెలిచిన, ఓడినా అభ్యర్థులకు ఏలాంటి మనస్పర్థలు లేకుండా, వారి వారి గ్రామాలను అభివృద్ధి చేసుకొవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మధుకర్‌రెడ్డి, ఏంపీడీవో రాజేష్, ఏఆర్‌వో మాణయ్య, ఏఈవో నిర్మల, ట్రైనర్ సుభాష్‌తో పాటు ఆయా గ్రామాల అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలవేళ కాంగ్రెస్ బిజెపి పార్టీకి భారీ షాక్



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండలం పుల్కుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మరియు బిజెపి పార్టీ నుండి సుమారు 50 మంది సోమవారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు చేరిన వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేరిన వారిలో తుకారం, పుట్టి పోషాల్, పుట్టి నర్సింలు, సుభాష్, నాని, జహీర్, చాకలి అడవిరాజ్, వారి అనుచరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట సంగారెడ్డి, విట్టు గోండ, పుట్టి శివరాజ్, అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమం

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే "తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం" సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్ అండ్ బి ఈ ఈ వేణు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన వివిధ గ్రామాల ప్రజలు

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రచారం



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బద్దారం లక్ష్మీపూర్ బురుగుపల్లి ముసాపేట్ దానంపల్లి శివాయపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల మద్దతుగా ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్యే సంజీవరెడ్డికి ఘన స్వాగతం పలికిన వివిధ గ్రామాల ప్రజలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను చూసి ప్రజలు అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నందుకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ధన్యవాదాలు తెలిపారు పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ నారా గౌడ్ మధు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# పేటలో పోలీసుల కవాతు.




**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పెద్ద శంకరంపేట లో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అల్లాదుర్గం సర్కిల్ పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట అల్లాదుర్గం ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి శంకర్ అల్లాదుర్గం సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ.. ఎంపీడీవో షాకీర్ అలీ.

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**



గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పెద్ద శంకరంపేటలో సోమవారం ప్రొసీడింగ్ అధికారులకు పేట ఎంపీడీవో షాకిర్ అలీ.. తాసిల్దార్ శ్రీనివాస్ లు శిక్షణ ఇచ్చారు.. గ్రామపంచాయతీలలో ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలి అనే అంశములపై పిఓలకు పలు సూచనలు సలహాలు చేశారు. పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.. 56 పోస్టల్ బ్యాలెట్. వినియోగం పెద్ద శంకరంపేట మండలంలో మొత్తం 61 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా సోమవారం సాయంత్రం వరకు 56 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఉపయోగించుకున్నట్లు పేట ఎంపీడీవో షాకీర్ అలీ తాసిల్దార్ లు తెలిపారు..

# గోపులారం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

**మహేశ్వరి సతీష్ వేగం౦ సేవలతో ప్రజాదరణ పెంపు**

**ఇంటింటికి చేరుకుంటున్న అభ్యరి అభివృద్ధి ప్రణాళికలు ప్రజల్లో చర్చనీయాంశం**

**కరోనా సమయంలో చేసిన సేవలు ప్రజలు గుర్తుంచుకుంటున్నారు**

**యువత మహిళా అభ్యున్నతికి ప్రత్యేక కార్యాచరణ**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ప్రచారంలో భాగంగా గోపులారం సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలిచిన మహేశ్వరి సతీష్ గ్రామంలో ప్రజాదరణను సంతరించుకుంటూ ఇంటింటికి వెళ్లి ఓటర్లతో మమేకమవుతున్నారు. తాము చేసిన సేవలను గుర్తు చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం రూపొందించిన ప్రణాళికలను ప్రజలకు వివరించారు.గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఐమాక్స్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు నిర్ణయాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపి, గత కొంతకాలంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని ప్రజలకు వివరించారు.కరోనా మహమ్మారి సమయంలో గ్రామంలో ఎవరికి అవసరం వచ్చినా, ఇంటికెళ్లి కోవిడ్ పరీక్షలు చేయించడం, మందులు అందించడం, అత్యవసర సహాయం అందించడం వంటి సేవలను సతీష్ చేపట్టారని గ్రామస్తులు గుర్తిస్తున్నారు.యువ నాయకులు మరియు మిత్రుల సహకారంతో గ్రామ యువత కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం, ఆసుపత్రులకు వ్యక్తిగతంగా వెళ్లి రోగులను పరామర్శించడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు గ్రామంలో మంచి ప్రతిచర్యను తెచ్చాయి.గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి కూడా మిత్రుల సహాయంతో సహకారం అందించారు. వైద్యం అవసరమైనప్పుడు డాక్టర్లను సంప్రదించి ప్రత్యేక భరణీ ద్వారా చికిత్స అందేలాకృషి చేశారు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని, గోపులారాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, పెద్దలు యువత మహిళలు అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని మహేశ్వరి సతీష్ పేర్కొన్నారు.

# అశీర్వాదించండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.

## సర్పంచ్ అభ్యర్థి రాధిక ఏసయ్య

**రాయికోడ్, న్యూస్**



మండలంలోని నల్లంపల్లి గ్రామ పంచాయతీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి సాధించి ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలు విడతల వారిగా పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని సర్పంచ్ అభ్యర్థి రాధిక ఏసయ్య అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు నల్లంపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అన్ని విధాలుగా మురికి కాల్వలు సీసీ రోడ్లు గ్రామానికి అవసరమైన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం అయ్యాయని, గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి మీ యొక్క అమూల్యమైన ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు.

# శంషోద్దీన్ పూర్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

## సర్పంచ్ అభ్యర్థి తాండూర్ వెంకటేశం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని శంశోద్దిన్ పూర్ గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది ప్రచారంలో భాగంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన తాండూర్ వెంకటేశం గ్రామంలో ప్రజాదరణను సంతరించుకుంటూ ఇంటింటికి వెళ్లి ఓటర్లతో మమేకమవుతున్నారు. తాము చేసిన సేవలను గుర్తు చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం రూపొందించిన ప్రణాళికలను ప్రజలకు వివరించారు.గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఐమాక్స్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు నిర్ణయాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని యువ నాయకులు తెలిపారు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని, శంషోద్దిన్ పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, పెద్దలు%-%యువత%-%మహిళలు అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు అందుకని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తాండూర్ వెంకటేశం కోరారు

# ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జోరు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

రాయికోడ్ మండల పరిధిలోని మోరగ్గ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజలు బిజీబిజీగా కడప గడపకు తిరిగి పోటాపోటీగా నువ్వా.. నేనా..? అంటూ తమ గుర్తుకు ఓటు వేయాలంటు గడప గడపకు ఓటర్లను ఆకర్షిస్తున్నారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారు కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి లక్ష్మణ్ రావు పాటిల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తమకు కేటాయించిన కత్తెర గుర్తు మెంబర్లుగా పోటీచేస్తున్న వారికి కేటాయించిన గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటి చేస్తున్న వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధే లక్ష్యం

**సిసిరోలు, డ్రైనేజీ, ఐమాక్స్ లైట్లు మౌలిక సదుపాయాల విస్తరణ వాగ్దానం**

**యువతకు ఉద్యోగావకాశాలు కాంగ్రెస్ అభ్యర్థి ప్రధాన హామీ**

**పార్టీ పెద్దల సహకారంతో సమగ్ర అభివృద్ధి**





**కొండాపూర్ మేజర్ న్యూస్**

గొల్లపల్లి గ్రామంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల ప్రచారం పురోగమిస్తోంది. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థి బలరాజ్ గౌడ్ ఇంటింటి తిరుగుతూ ఓటర్లను పలకరిస్తున్నారు. గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరించారు.గ్రామం కోసం తాను చేయదలచిన అభివృద్ధి పనులను వివరించి సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ, ఐమాక్స్ లైట్ల ఏర్పాటు, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన . గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి పార్టీ పెద్దల సహకారంతో కృషి చేస్తాను" అని తెలిపారు.గొల్లపల్లిని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లేందుకు తనకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను వేడుకుంటున్న బలరాజ్ గౌడ్ ప్రచారం గ్రామంలో చురుగ్గా సాగుతోంది.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**"ప్రశాంతమైన, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ**

**ప్రజలు సహకరించాలని కోరుతున్నాం**

**తహసిల్దార్ అశోక్**

**కొండాపూర్ మేజర్ న్యూస్**



గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ 11వ తేదీన జరగబోయే పోలింగ్ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ అశోక్ సోమవారం పరిశీలించారు. ఏడు పోలింగ్ కేంద్రాలకు చుట్టు ప్రహరీ గోడలు లేనట్లు గుర్తించిన అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు.తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ,"మండలంలో ఎలాంటి సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయా? స్థానికంగా పాత వివాదాలు ఉన్నాయా? అన్న అంశాలన్నీ విచారణ చేశాం. పోలింగ్ పూర్తిగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నాం. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు.

# ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య
## అన్ని మండల కేంద్రాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు

**సంగారెడ్డి, మేజ న్యూస్ ప్రతినిధి ...**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.మొదటి దశ ఎన్నికలు నిర్వహించనున్న గుమ్మడిదల, హత్నూర ,కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట, సంగారెడ్డి మండలాలల్లో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులందరూ ఈ నెల 9 వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఓటు వేయాలని కోరారు.అదే విధంగా రెండవ దశలో ఎన్నికలు జరగనున్న అందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్ పల్లి, జహీరాబాద్ మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు డిసెంబర్ 10 నుండి 12 వ తేదీలోపు సంబంధిత మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.మూడవ దశ ఎన్నికలు జరగనున్న కల్హేర్, కంగిటి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో డిసెంబర్ 13 నుండి 15వ తేదీ లోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆయా ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో నిర్ణీత తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# గ్రామాభివృద్ధి అన్ని విధాలుగా సహకరిస్తా కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మునిపల్లి మొగులయ్య



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని ఇందూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మునిపల్లి మొగులయ్య కోరారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో పలు సమస్యలు నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఎంతోమంది చదువుకుని గ్రామంలో నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారికి ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానన్నారు.చాలా మందికి పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు.రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు కల్వట్లు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీకి సొంతభవనం, ఎస్సీ,బీసీ కమ్యూనిటీ భవనాల మంజూరు కోసం కృషి చేస్తానన్నారు. అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని వారు కోరారు

# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా. సర్పంచ్ అభ్యర్థి రాయి పల్లి కృష్ణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి ఉంచి మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో పూర్తిస్థాయిలో పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాయిపల్లి కృష్ణ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు మహిబత్ పూర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అన్ని విధాలుగా మురికి కాల్వలు సీసీ రోడ్లు గ్రామానికి అవసరమైన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం అయ్యాయని, గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి మీ యొక్క అమూల్యమైన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు. గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా పేరు తీసుకవస్తానని హమీచ్చారు.

# డప్పూర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి జోరు.. కాంగ్రెస్ భేజారు..

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్:**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని డప్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ జోరుకు, స్పీడ్ కు కాంగ్రెస్ తోపాటు ఇతర అభ్యర్థులు బేజారు అవుతున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి హమ్నాబాద్ అంబిక శివరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సహకారంతో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులే సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపిస్తాయన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీ లు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అందుకు తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల తీర్చిదిద్దుతానన్నారు. అందుకు బీఆర్ఎస్ తరుపున తాను పోటీలో ఉన్నానని, తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

## హుల్గేరా సర్పంచ్ అభ్యర్థి మల్కెరి బాబన్న

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని హుల్గేరా గ్రామ సర్పంచ్ అభ్యర్థి మల్కెరి బాబన్న కోరారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో పలు సమస్యలు నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు నిర్మూలన కోసం సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు.రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు కల్వట్లు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీకి సొంతభవనం, ఎస్సీ,బీసీ కమ్యూనిటీ భవనాల మంజూరు కోసం కృషి చేస్తానన్నారు. అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని వారు కోరారు

# సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే..చాల్కి రూపురేఖలు మారుస్తా



## చాల్కి బిఆర్ఎస్ అభ్యర్థి అశోక్ యాదవ్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను గెలిపిస్తే మండలంలోని చాల్కి గ్రామ రూపురేఖలు మారుస్తానని చాల్కి బిఆర్ఎస్ అభ్యర్థి అశోక్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. మండలంలోనే చాల్కి అభివృద్ధిలో కుంటు పడిందని, గ్రామం అభివృద్ధిని సాధించాలంటే తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు.

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది



## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి

విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఉద్బోధించారు.



సోమవారం కలెక్టర్ సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కాలేజీలోని విద్యా, మౌలిక వసతుల పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కాలేజీ ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, కోర్సుల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. కాలేజీ మొత్తం విస్తీర్ణం, విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న కోర్సులు, రోజు వారి హాజరు, బోధన విధానం తదితర వివరాలను కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్లాస్‌రూమ్‌లలోకి వెళ్లి బోధనా ప్రక్రియ ఎలా సాగుతోంది, సిలబస్ పూర్తయిందా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాలేజీకి హాస్టల్ వసతి ఉంటే మరింత మంది విద్యార్థులు కళాశాలలో చేరే అవకాశముందని కళాశాల సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ హాస్టల్ ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులందరికీ తమకంటూ ఒక స్పష్టమైన లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలగా, క్రమశిక్షణతో చదివితే, తప్పకుండా ఉన్నత స్థాయికి ఎదగ వచ్చన్నారు. విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అన్నారు. ప్రతి అవకాశం వినియోగించుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్శనలో తహసిల్దార్ బాల్ రాజ్ ,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 1:50 లక్షల నగదు పట్టివేత

కల్హేర్ మేజర్ న్యూస్



ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం కారులను బైకులను చెక్ చేస్తూ పంపిస్తున్న తరుణంలో నారాయణఖేడ్ కల్హేర్ మండల్ మాసంపల్లి గ్రామ సమీపంలో సోమవారం మాసంపల్లి నుంచి కల్హేర్ వైపుకు ద్విచక్ర వాహనంపై వస్తున్న అనిల్ గౌడ్ అనే వ్యక్తి వద్ద లక్షన్నర నగదు పట్టుకొని సీజ్ చేశాం గ్రామపంచాయతీ ఎన్నికల తనిఖీల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో బైక్ పై లక్షన్నర నగదుతో వస్తున్న వ్యక్తిని తనిఖీ చేయగా ఆయన వద్ద ఉన్న నగదును సీజ్ చేశాం. ఈ నగదును సరైన ఆధారాల పత్రాలు సమర్పిస్తే తిరిగి చెల్లిస్తాం అని ఎస్సై రవి గౌడ్ తెలిపారు గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు 50 వేలకు మించి నగదు ఎవరు తమ వెంట తీసుకెళ్ల వద్దని హెచ్చరించారు

# సర్పంచ్ అభ్యర్థి పై కేసు నమోదు....

మద్దూరు/మేజర్ న్యూస్....

మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బాండ్ పేపర్ ద్వారా ఓటర్లను ప్రభావితం చేసినట్లు కమలాకర్ రెడ్డి పై ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# పదాతిదళానికి గీతం సేవలు

## రక్షణ సేకరణ నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేసిన గీతం సీఎస్ఈ అధ్యాపకులు, విద్యార్థులు



పటాన్ చెరు మేటర్ న్యూస్....

న్యూఢిల్లీలోని భారత సైన్యం, పదాతిదళ ప్రధాన కార్యాలయం కోసం 'రక్షణ సేకరణ నిర్వహణ వ్యవస్థ' అభివృద్ధి, విస్తరణకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు తోడ్పాటును అందించింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆచార్యురాలు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల బృందం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ప్రధాన పరిశోధకురాలిగా వ్యవహరించిన ప్రొఫెసర్ ప్రీతి 2025 మే నుంచి నవంబర్ వరకు ఈ ప్రాజెక్టును నడిపించారు. నిరంతరం దశలవారీ విస్తరణల ద్వారా సజావుగా పురోగతిని నిర్ధారించారు. ఆమెకు సహాయ పరిశోధకుడిగా (కో-ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్) డాక్టర్ ఎస్. రామకృష్ణ, ఇద్దరు విద్యార్థి డెవలపర్లు- నిడదవోలు కుందన్, దిగుదాడి ప్రణశ్ రాహుల్ మద్దతు ఇచ్చారు. పదాతిదళంలో సేకరణ ప్రక్రియలను క్రమబద్ధీకరించి, బలోపేతం చేయడానికి రూపొందించిన ఈ వ్యవస్థ ఇప్పుడు పూర్తిగా సిద్ధమై, వినియోగ దశకు చేరుకుంది. ఇది జాతీయ రక్షణ కార్యకలాపాలకు గీతం హైదరాబాదు చేసిన గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ విజయానికి గుర్తింపుగా, ఇండియన్ ఆర్మీ ఇన్ ఫాంట్రీ ప్రధాన కార్యాలయం ప్రొఫెసర్ ప్రీతి, ఆమె బృందాన్ని ఇటీవల జరిగిన తుది విస్తరణ, వ్యవస్థ ప్రదర్శన, సత్కార కార్యక్రమానికి న్యూఢిల్లీకి అధికారికంగా ఆహ్వానించింది. ఈ మైలురాయి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి గర్వకారణంగా నిలుస్తుంది. ఇది ప్రభావవంతమైన, దేశ-కేంద్రీకృత సాంకేతిక ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రొఫెసర్ ప్రీతి నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది.



# ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలి



## -సీఐ రేణుక రెడ్డి

రేగోడు మేజర్ న్యూస్:

ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలని సిఐ రేణుక రెడ్డి సూచించారు. సోమవారం రేగోడు మండలంలోని కొత్వాల్ పల్లి,మర్పల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పోచయ్య ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హెూరు ప్రచారం జోరు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజలు బిజీబిజీగా గడుపుతున్నారు పోటాపోటీగా నువ్వా నేనా అంటూ తమ గుర్తుకు ఓటు వేయాలంటు గడప గడపకు ఓటర్లను ఆకర్షిస్తున్నారు. మండలంలోని దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటిస్తున్న బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి బేగరి మచ్చేందర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తమకు కేటాయించిన కత్తెర గుర్తు, వార్డు మెంబర్లుగా పోటీచేస్తున్న వారికి కేటాయించిన గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారిస్తానని తెలిపారు. ఈయొక్క ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోటి చేస్తున్న వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.